


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -53 శనివారం 26 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

### - ప్రధాని మోడీతో సీఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకు నే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటు ందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అన్నారు. శు క్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖు స్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖు స్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నా రు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు- కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.



# రణం తప్పదా....

## భారత్ పాకిస్థాన్... ఎవరి బలం ఎంత?





**పహల్గామ్ దాడితో భారత్, పాక్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి**

**గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదికలో ఆసక్తికర అంశాలు**

**ఆయుధ సంపత్తిలో పాక్ పై భారత్ దే పైచేయి**



పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి నిలిచింది. 26 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులను, వారి మూలాలను నిర్మూలించేందుకు భారత్ సైనిక చర్యకు దిగే అవకాశాలు కూడా ఉన్నాయి అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో... ప్రపంచ దేశాల సైనిక శక్తిని అంచనా వేసే గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదిక, భారత్ మరియు పాకిస్థాన్ దేశాల మధ్య సైనిక సామర్థ్యంలో ఉన్న వ్యత్యాసాలను స్పష్టంగా వెల్లడించింది.

## పాక్ పౌరుల జాబితా పంపండి

- రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు.

**భద్రతా బలగాల అతి పెద్ద ఆపరేషన్...**

## మావోయిస్టుల సంచలన లేఖ

- మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేశ్ పేరిట ప్రకటన విడుదల
- కర్రెగుట్టలో కొనసాగుతున్న కూంబింగ్ ఆపేయాలని విజ్ఞప్తి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు రావాలన్న రూపేశ్



2లో



## రేవంత్ రెడ్డి శాంతి ర్యాలీ

### పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ

- జమ్మూకశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిరసన
- తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజా వద్ద శాంతి ర్యాలీ
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ
- పీపుల్స్ ప్లాజా నుంచి ట్యాంక్ బండ వరకు ప్రదర్శన



2లో

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్



**శ్రీనగర్,ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవా దాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ మిగతా 2లో...

## నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

### సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** హెచ్‌ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు.భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

## ఇది రైజింగ్ తెలంగాణ



భారత్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాం

సమ్మిట్ ద్వారాపెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం

కాంగ్రెస్ మూల సిద్ధాంతాల ఆధారంగానే సదస్సు : భట్టి

శుక్రవారం నాటి కార్యక్రమాలన్నీ నేటికి వాయిదా

2లో.

## గులాబీ పండగకు సర్వం సిద్ధం

- రజతోత్సవ సభకుముస్తాబైన వరంగల్‌జిల్లా ఎల్కతుర్తి
- సభాస్థలిలో భారీ ఏర్పాట్లు 800 ఎకరాల్లో పార్కింగ్
- 1200 టాయిలెట్లు,12 వైద్య శిబిరాలు



2లో.

# గులాబీ పండగకు సర్వం సిద్ధం

**వరంగల్ ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):**

వరంగల్ జి ల్లా ఎలతుర్తి మండల కేంద్రంలో ఈనెల 27న ని ర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు సర్వం సిద్ధమైంది. రజతోత్సవ సభ సందర్భంగా వరంగల్ మహానగరం నలు దిశల్లో గులా బీ రంగుతో ముస్తాబవుతున్నది. బిఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 25 సంవత్సరాల రజతోత్సవ సభను పండుగ కార్యక్రమంగా ఘనంగా నిర్వహించేందుకు పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1,200 ఎ కరాల్లో సభా సభ వేదికను ఏర్పాటు చేశారు. సభ వేదికపై 500 మంది కూర్చునేవిధంగా వేదికను సిద్ధం చేశారు. విఐపి గ్యాలరీకి లక్ష కుర్చీలను ఏ ర్పాటు చేశారు. సభకు 15 లక్షల మంది ప్రజలు హాజరయ్యేందుకు అవకాశం ఉందని నేతలు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రం నలుమూలల నుం డి భారీ ఎత్తున సభకు ఆహ్వానించేందుకు ఇప్పటి కే ముమ్మర ప్రచారం చేపట్టి ఇన్‌ఛార్జిలను నియమించి సభకు వచ్చేందుకు కావాల్సిన రవాణా ఏ ర్పాట్లు పూర్తి చేశారు. సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని కార్యక్రమాలు పూర్తిచేశారు. ఈ బహిరంగ సభలో సభా వేదికకు 300 ఎకరాలు, సభాస్థలికి 900 ఎకరాలు పార్కింగ్‌కు 800 ఎకరాల స్థలాలు కేటాయించి, అందుకు సంబంధించిన ఏర్పాటు పూర్తి చేశారు. వచ్చిన విఐపిలతోపాటు ప్రజలకు గ్యాలరీల వారీగా కు ర్చీలను ఏర్పాటు



చేస్తున్నారు.

మహిళలకు ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. వచ్చిన ప్రజలకు ఎండ తీవ్రత తగలకూడదనే ఉద్దేశంతో కూలర్లు, వాటర్ ప్యాకెట్లు , మజ్జిగ ప్యాకెట్లను ఏర్పాటు చేశారు. పది లక్షల మందికి తాగు నీటితోపాటు మజ్జిగ ప్యాకెట్లను ఇప్పటికే ఆర్డర్ చేశారు. సభను సజావుగా నిర్వహించేందుకు 2,000 మంది వ లంటీర్లను నియమించనున్నారు. సభకు వచ్చే వా హనాలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా వాలంటీర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాటు చేశారు. వచ్చిన ప్రజలకు 1,200 టాయిలెట్స్ ను నిర్మించారు. 1,200 వైద్య శిబిరాలు, 23 ఎల్‌సిడి లు, రెండు పెద్ద ఎల్‌సిడిలు, రెండు సెంటర్ లైటింగ్‌లు ఏర్పాటు చేశారు. సభ నిర్వహణ ఏర్పాట్లపై ఇప్పటికే మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు రెండు రోజుల క్రితం ఇక్కడకు వచ్చి ఏర్పాట్లను సమీక్షించి కావల్సిన చేర్పు లు, మార్పులను చేపట్టి, వాటిపై సూచనలు చేసి దిశానిర్దేశం చేశారు. ఆ తర్వాత జాగృతి అధ్యక్షురాలు, పార్టీ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత సభా వే దికను సందర్శించి అక్కడ ఏర్పాట్లను చూసి సం తృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం సభ వేదిక పనులు సభా స్థలానికి సంబంధించిన పనులను స్థానిక నాయకులు ఏర్పాట్లను ముమ్మరం చేశా రు. శనివారం మధ్యాహ్నం వరకు పూర్తిస్థాయిలో సభ సర్వహంగులతో పనులు పూర్తికానున్నాయి. ఇదిలా ఉంటే వరంగల్ ఉమ్మడి జిల్లాలో నాలుగు దిశల నుండి వచ్చే కార్యకర్తలకు ప్రజలకు స్వాగ త తోరణాలను భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. నగరం మొత్తం గులాబీమయంతో గుబాలించే వి ధంగా తోరణాలు భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు.

27 ఉదయానికే ఎడ్లబండ్లు, పాదయాత్రలతో చేరిక భారీ బహిరంగ సభకు రాష్ట్రం నుండి ఎడ్లబండ్లతో బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు 27 ఉదయం నుండి మధ్యాహ్నం వరకు బహిరంగ సభాస్థలికి చేరుకోనున్నారు. ఎడ్లబండ్లకు సంబంధించిన విడిది ఏర్పాట్లను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. సిద్దిపేట ఖమ్మం కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి బిఆర్ఎస్, బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో పాదయాత్రల ద్వారా కార్యకర్తలు, నాయకులు బయలుదేరారు. వారందరూ ఆదివారం మధ్యాహ్నం వరకు సభా వేదికకు చేరుకోనున్నారు.

# రణం తప్పదా ...

(మొదటి పేజీ తరువాయి)

ఈ నివేదిక ప్రకారం, ప్రపంచ సైనిక శక్తి ర్యాంకింగ్స్‌లో భారత్ నాలుగో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ పన్నెండో స్థానంలో నిలిచింది. ఇరు దేశాల మధ్య మానవ వనరులు, వైమానిక, భూతల, నౌకాదళ బలాల్లో గణనీయమైన తేడాలు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్ 2025 నివేదిక ప్రకారం, భారత్ పవర్ ఇండెక్స్ స్కోరు 0.1184 కాగా, పాకిస్థాన్ స్కోరు 0.2513గా నమోదైంది. తక్కువ స్కోరు అధిక సైనిక సామర్థ్యాన్ని సూచిస్తుంది.

**మానవ వనరులు**

సైనిక సిబ్బంది విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. సుమారు 140 కోట్ల జనాభా కలిగిన భారత్‌లో 14,55,550 మంది క్రియాశీలక సైనికులు ఉండగా, 11,55,000 మంది రిజర్వ్ సిబ్బంది, 25,27,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నాయి. మరోవైపు, దాదాపు 25 కోట్ల జనాభా కలిగిన పాకిస్థాన్‌లో 6,54,000 మంది క్రియాశీలక సైనికులు, 5,50,000 మంది రిజర్వ్ సిబ్బంది, 5,00,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

**వైమానిక దళ బలాబలాలు**

వైమానిక శక్తిలోనూ భారత్ గణనీయమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. భారత్ వద్ద మొత్తం 2,229 విమానాలు ఉండగా, పాకిస్థాన్ వద్ద 1,399 విమానాలు ఉన్నాయి. కీలకమైన యుద్ధ విమానాల సంఖ్యలో భారత్ (513)... పాకిస్థాన్ (328) కంటే ముందుంది. అలాగే, భారత్ వద్ద 80 ఎటాక్ హెలికాప్టర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద 57 ఉన్నాయని నివేదిక తెలిపింది.

**భూతల సైనిక శక్తి**

భూతల దళాల సామర్థ్యాన్ని పరిశీలిస్తే, భారత్ వద్ద 4,201 యుద్ధ ట్యాంకులు ఉండగా, పాకిస్థాన్ వద్ద 2,627 ట్యాంకులు ఉన్నాయి. ఆర్మర్డ్ వాహనాల సంఖ్యలో భారత్ (1,48,594)... పాకిస్థాన్ (17,516) కన్నా చాలా ముందుంది. అయితే, మొబైల్ రాకెట్ వ్యవస్థల విషయంలో పాకిస్థాన్ (600)... భారత్ (264) కంటే ఎక్కువ సంఖ్యను కలిగి ఉన్నట్లు గణాంకాలు చూపుతున్నాయి.

**నౌకాదళ సామర్థ్యం**

నౌకాదళ బలం విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యాన్ని



కలిగి ఉంది. భారత్ వద్ద మొత్తం 293 నౌకాదళ ఆస్తులు (%ఖుంంవం%) ఉండగా, పాకిస్థాన్ వద్ద 121 ఉన్నాయి. ముఖ్యంగా, భారత్ రెండు విమాన వాహక నౌకలను (%ూఱతీషతీఖుట్ ఝుతీతీఱవతీం%) కలిగి ఉండగా, పాకిస్థాన్ వద్ద ఒక్కటి కూడా లేదు. జలాంతర్గాముల (%ూబఎఝుతీఱఅవం%) సంఖ్యలో భారత్ (18) పాకిస్థాన్ (8) కన్నా ముందుంది. అలాగే, భారత్ వద్ద 13 డిస్ట్రాయర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద అవి లేవని నివేదిక వెల్లడించింది.

**రక్షణ బడ్జెట్ వ్యత్యాసం**

రక్షణ రంగంపై చేసే ఖర్చులో ఇరు దేశాల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. భారత్ వార్షిక రక్షణ బడ్జెట్ సుమారు 75 బిలియన్ డాలర్లు కాగా, పాకిస్థాన్ రక్షణ బడ్జెట్ 7.64 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ గణాంకాలు సైనిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో వనరుల లభ్యతలో ఉన్న తేడాను సూచిస్తున్నాయి.

# ఇది రైజింగ్ తెలంగాణ

**హైదరాబాద్ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):**

ఇది రైజింగ్ తెలంగాణ అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ భారత్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పె ట్టుబడులు ఆహ్వానించానున్నామన్నారు. ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన నిపుణులు హాజరైనట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రోగ్రెసివ్ ఆలోచనలో తెలంగాణను ప్ర పంచానికి ఒక మోడల్‌గా చూపేందుకు భారత్ సమ్మిట్ గొప్ప కార్యక్రమంగా భావించి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఆయన తెలిపారు. 100 దేశాలకు పైబడిన ప్ర భు త్వ అధినేతలు, ప్రతినిధులు, కార్పొరేట్ దిగ్గజాలు ఇలా మొ త్తంగా 450 మంది ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సమ్మిట్‌లో టెర్రరిజంపై డిక్లరేషన్ చేయనున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.

భారత్ సమ్మిట్ ద్వారా కాంగ్రెస్ దిశా నిర్దేశం చేస్తుందని ఆయన అన్నారు. ప్రపంచంలో కోల్డ్‌వార్ జరుగుతు న్న సమయంలో ప్రపంచం మొత్తం రెండు కూటములుగా విడిపోయిన సమయంలో కొన్ని దేశాలతో కలిసి ఆనాటి ప్రధాని పండిట్ లాల్ నెహ్రూ అలీన విధానాన్ని తీసుకొని ప్రపంచానికి దిశా నిర్దేశం చూపారన్నారు. సుదీర్ఘకాలం తర్వాత ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక, రాజకీయ సామాజిక అసమానతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అహింస, సత్యం, సామాజిక న్యాయం అనే మూడు ప్రాథమిక మూల సిద్ధాంతాలతో మరోసారి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ భారత్ సమ్మిట్ ద్వారా దిశా నిర్దేశం చేస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాల ఆధారంగా భారత్ సమ్మిట్ జరుగుతుందని, ఈ సమ్మిట్ లో శాంతి కాముకులు, ప్రపంచ న్యాయం కోరుకునే వారు (గ్లోబల్ జస్టిస్) ప్రోగ్రెసివ్ ఆలోచనలు కలిగిన వారు 8 ప్యానెల్స్ గా చర్చల్లో పాల్గొన్నారని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ మూల సిద్ధాంతాల గురించి ప్రపంచ




ప్రతినిధులకు

100 దేశాల నుంచి హాజరైన ప్రతినిధులు లింగ న్యాయం, ఫెమినిస్ట్ ఫ్యూచర్, ఫ్యాక్ట్ వర్సెస్ ఫిక్షన్, కౌంటరింగ్ డిస్ ఇన్ఫర్మేషన్, యూత్ అండ్ పాలిటిక్స్ ఆఫ్ టుమారో, షేపింగ్ న్యూ మల్టీ ల్యాటరీజం వంటి అంశాలపై లోతుగా చర్చలు చేశారని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్‌లో నిర్వహించే భారత్ సమ్మిట్ కార్యక్రమం చారిత్రాత్మకమైన సమ్మిట్‌గా నిలిచిపోతుందని డిప్యూటీ సిఎం అభివర్ణించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమం గురించి భారత్ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పామన్నారు. సామాజిక న్యాయం, అభివృద్ధిని మేళవించి కాంగ్రెస్ మూల సిద్ధాంతాలను ఏ విధంగా ముందుకు తీసుకుపోతున్నామో ప్రపంచ ప్రతినిధులకు వివరించామని ఆయన వెల్లడించారు. క్లీన్ అండ్ గ్రీన్ న్యూ ఎనర్జీ పాలసీ ద్వారా 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, రీజనల్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు మధ్య ఏర్పాటు చేస్తున్న క్లస్టర్స్, ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, నాలెడ్జ్ ఐటీ సెంటర్, ఇందిరాగిరి జల వికాసం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు, రాజీవ్ యువ వికాసం తదితర పథకాల గురించి భారత్ సమ్మిట్ హాజరైన ప్రతినిధులకు వివరించామని ఆయన చెప్పారు.

గ్లోబల్ జస్టిస్ నిర్ణయాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమం గురించి ప్రపంచ ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేశారని ఆయన వెల్లడించారు. దేశానికే మోడల్‌గా నిలవబోతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా ప్రతినిధులను కోరినట్లు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పారు. అదేవిధంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకున్న గ్లోబల్ జస్టిస్ నిర్ణయాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని ఈ సమ్మిట్‌కు హాజరైన ప్రతినిధులు స్వాగతించి, అభినందించారని డిప్యూటీ సిఎం భట్టి వెల్లడించారు.

**హైదరాబాద్ లో సమ్మిట్ జరగడం రాష్ట్రానికి గర్వకారణం: మంత్రి ఉత్తమ్**

భారత్ సమ్మిట్ ఒక చారిత్రాత్మక ఘట్టమని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ లో సమ్మిట్ జరగడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఈ సమ్మిట్‌తో తెలంగాణ అంతర్జాతీయ స్థాయిలో రోల్ మోడల్‌గా నిలిచే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కాశ్మీర్‌లో ఉగ్రదాడి దురదృష్టకరమన్నారు. దేశంలో అస్థిరతకు కుట్రలు జరుగుతున్నాయని, భారత ప్రభుత్వం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. యావత్ భారతదేశం సంఘటితం కావలసిన తరుణం –ఆసన్నమయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఉగ్రవాదులు పన్నిన కుట్రలను యావత్ భారతదేశం సంఘటితంగా తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. భారత వైమానిక దళంలో పనిచేసిన అనుభవాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుకు చేసుకున్నారు. తాను శ్రీనగర్ సమీపంలోని అవంతి ఎయిర్ ఫీల్డ్, లడక్, సియోచిన్ గ్లెసియర్‌లో పనిచేసిన ఉదంతాలను ఆయన వివరించారు. కాశ్మీర్ గురించి తనకు స్పష్టమైన అవగాహన ఉందని, ఇక్కడ జరిగిన దాడి హిందూ,- ముస్లింల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకేనని ఆయన మండిపడ్డారు.

**శుక్రవారం జరగాల్సిన కార్యక్రమాలన్నీ వాయిదా**

భారత్ సమ్మిట్ లో భాగంగా నేడు (శుక్రవారం) జరగాల్సిన పలు కార్యక్రమాలు శనివారానికి వాయిదా పడ్డాయి. కేంద్రం శుక్రవారం సంతాప దినంగా ప్రకటించడంతో ఈ కార్యక్రమాలను వాయిదా వేశారు. నేడు సిఎం రేవంత్ రెడ్డి చేయాల్సిన హైదరాబాద్ డిక్లరేషన్ సైతం శనివారానికి వాయిదా పడింది.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం ఈ అభివృద్ధి ప్రస్థానంలో ఒక భాగమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. “అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం” అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. పిఠాపురంలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి స్థాయిని పెంచుతున్నామని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి శాంతి ర్యాలీ....

## పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా హైదరాబాద్‌లో శాంతి ర్యాలీ జరిగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని పీపుల్స్ ప్లాజా వద్ద నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు రాష్ట్ర మంత్రులతో పాటు మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఈ ర్యాలీలో పాల్గొని ఉగ్రవాద చర్యలను ఖండించారు. ఈ శాంతి ప్రదర్శన పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమై ట్యాంక్‌బండ్‌పై ఉన్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో బాధితులకు సంఘీభావం తెలపాలని, ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో ఏఐసీసీ ముఖ్య నేతలు సమావేశమై చర్చించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, డివిజన్ కేంద్రాల్లో శాంతియుత నిరసనలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఇచ్చిన పిలుపులో భాగంగానే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ శాంతి ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. కాగా, ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం వద్ద కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు జాతీయ నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

# భద్రతా బలగాల అతి పెద్ద ఆపరేషన్...

## మావోయిస్టుల సంచలన లేఖ

మావోయిస్టుల నుంచి సంచలన లేఖ విడుదలైంది. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో కొనసాగుతున్న కూంబింగ్‌ను వెంటనే నిలిపివేయాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. కర్రెగట్ట, నాడ్‌పల్లి, పూజారి కాంకేర్ అటవీ ప్రాంతాల్లోని ‘మావోయిస్టు బెటాలియన్ నెం.1’ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ స్థావరంలోనే మావోయిస్టు కేంద్ర కమిటీ నేతలు, కీలక కమాండర్లు ఉన్నట్టు భద్రత బలగాలు భావిస్తున్నాయి. దాదాపు 10 వేల మంది సుశిక్షితులైన కమాండోలు ఈ స్థావరం దిశగా దూసుకుపోతున్నారు. మావోయిస్టులను ఏరిపారేసే కార్యాచరణలో చరిత్రలోనే ఇది అతి పెద్ద ఆపరేషన్ అని కేంద్రం చెబుతోంది.

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

**బెంగళూరు,ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూ రులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదా బాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు- కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994-2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

# రాష్ట్ర ల అభివృద్ధి టీడీపీ పార్టీ తోనే

**-టిడిపి పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణీ**

**-రాష్ట్ర పరిషత్తులు ఓరుగంటి ప్రభాకర్ కోదాడ**



**ఖమ్మం/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):**రాష్ట్ర ల అభివృద్ధి టీడీపీ పార్టీ తోనే సాధ్యంమవుతుందని టీడీపీ పార్టీ రాష్ట్ర పరిషత్తులు ఓరుగంటి ప్రభాకర్,టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథన్ అన్నారు.శుక్రవారం ఖమ్మం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఆఫీసులో టిడిపి పార్టీ సభ్యత్వం కార్డు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నే పేద ప్రజలకోసం అనునిత్యం పోరాటాలు చేస్తూ ప్రజా అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పతకాలను ప్రవేశ పెటిందాన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు అనునిత్యం పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలకు ప్రవేశ పెడుతున్నారని గుర్తు చేశారు. ప్రతి టీ డి పి కార్యకర్తలు నాయకులు అభిమానులు తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, రాష్ట్ర నాయకులు మసీద్ మూడో డివిజన్ మాజీ అధ్యక్షులు మీగడ రామారావు యాదవ్ టిడిపి సభ్యత్వం తీసుకున్నటువంటి మొరిమేకల చిన్న నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**రాయపర్తి/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):** పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని రాగన్నగూడెం గ్రామంలోని పోచమ్మ తల్లి గుడి మరమ్మత్తు పనులను శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తిని కలిగి ఉండాలని దైవారాధన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగా రెడ్డి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి,గజావెల్లి ప్రసాద్, మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, జగన్, ఎద్దు రమేష్,రాజేష్,నేతావత్ శ్రీధర్,కంది ప్రభాకర్,గ్రామ పార్టీ అధ్యక్షులు సరికొండ రాజిరెడ్డి,కార్యదర్శి కోలా యాకయ్య,సరికొండ యాకుబ్ రెడ్డి,మధుకర్,రెంటాల రాజిరెడ్డి, చిన్న బిక్షపతి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరుపాటి ఆర్థిక సహాయం



**రాయపర్తి/ఏప్రిల్ )25(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన కొట్టాం యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం మృతుని కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గట్టు కృష్ణమాచార్యులు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, సజ్జన్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలించిన

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**భూపాలపల్లి/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):**ఇందిరమ్మ మోడల్ ఇంటిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రేగొండ ఎంపీడీవో కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా నిర్మాణ నాణ్యతను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల నివాస అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా కొనసాగిస్తున్నదని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన గృహాలందించేందుకు సంబంధిత శాఖల అధికారు లు సమన్వయంతో పనిచేయాలన్నారుఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలి

**రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి**



**తల్లాడ/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):** కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ధాన్యం కొనుగోలు చేయాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూతల్లాడ మండలంలో మల్సూర్ తండా రైతులు గత నెల రోజుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. అధికారులకు చేసిన ఫలితం లేకపోందన్నారు. తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో తల్లాడ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఈ ధర్నా చెయ్యడం జరిగిందన్నారు. సన్న రకాలు పండించాలని ప్రభుత్వం నిర్ణయం మేరకు రైతులు పండించిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలు చేయకుండా మిల్లర్లతో మిల్లర్లతో మాట్లాడుకోమని బాధ్యత లేని సమాధానం చెబుతున్నారు మిల్లర్లు క్వింటా ధాన్యానికి 10 కేజీలు చొప్పున కటింగ్ ఇస్తే దించుకుంటామని చెప్పటం ప్రభుత్వం తమ బాధ్యత నుండి తప్పుకున్నట్లు ఉందని అన్నారు ఆరబోసిన ధాన్యానికి అకాల వర్షాలు ధాన్యం చెడిపోయే ప్రమాదం ఉందని టార్పాలిన్ పట్టాలు కొనుగోలు సెంటర్లో అందుబాటులో ఉంచాలని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి రోడ్డు దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ ధర్నాను ఉద్దేశించి తాసిల్దార్ వెంటనే కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తామని రైతుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య చల్లా నాగేశ్వరరావు షేక్ మస్తాన్ దశరథ నాయక్ మాలోత్ హనుమ బానోతు సైదా బానోతు బాల మాలోత్ మాన్సింగ్ భూక్య పీకు భూక్య రవి భూక్య శీను తదితరులు పాల్గొన్నారు.

# రెండు కంటైనర్లు పట్టివేత,100 పైగా గోవులు

**అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.-తల్లాడ ఎస్సై కొండలరావు**







**తల్లాడ/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):** అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. తల్లాడ ఎస్సై కొండలరావు అన్నారు. శుక్రవారం అక్రమంగా తరలిస్తున్న గోవుల రెండు కంటైనర్లు తల్లాడ ఎస్సై కొండలరావు పట్టుకున్నారు.ఈ సందర్భంగా తల్లాడ ఎస్సై కొండలరావు మాట్లాడుతూ వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా

అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎం వాహనంలో నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి 100పశువులను వాటి కళ్ళు చేతులు విరిసి మూగ జీవాలకు

వాహనాలు తనిఖీ చేస్తుండగా. విశాఖపట్నం విజయవాడ నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న. డీసీఎం వాహన%శీ% ఆపి తనిఖీ చేయగా అక్రమంగా అనుమతులు లేకుండా మూగ జీవాలు . పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 100 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పట్టుకున్నారు. డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా. నూజివీడు ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను కొనుగోలు చేసి. వాహనాలలో విజయవాడ హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు .పశువులను వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోశాలకు తరలించడం జరిగింది. అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని. అన్నారు. నిత్యం తనిఖీలు చేసి కట్టడి చేసిన గో అక్రమ రవాణా యాదేచ్ఛగా కొనసాగించడం చట్టరీత్యా నేరం ఈ అక్రమ రవాణాలో ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభను విజయవంతం చేయాలి.

**- మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య. సీనియర్ నాయకులు కావేరి చిన్ని కృష్ణ.**



**ములుగు/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):**చలో వరంగల్ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ కన్నాయిగూడేం. మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య. సీనియర్ నాయకులు కావేరి చిన్ని కృష్ణ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కన్నాయిగూడెం. మండలం అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య. జిల్లా నాయకులు కావేరి చిన్ని కృష్ణ ఆధ్వర్యంలో చలో వరంగల్ గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య. జిల్లా సీనియర్ నాయకులు కావేరి చిన్ని కృష్ణ. మాట్లాడుతూ సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఆటుపోట్లకు ఎదురొడ్డి తెలంగాణ అస్తిత్వాన్ని శిఖర స్థాయిలో నిలబెట్టిన పార్టీ ప్రజల ఆంక్షలకు అద్దం పడుతూ తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన నాయకత్వమే తరగని ఆస్తిగా టిఆర్ఎస్ పార్టీ ఉందన్నారు. 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న వేల టిఆర్ఎస్ రజతోత్సవం సభను లక్షలాదిగా ఇంటికొకరు పిల్ల పిత్తుగా తరలివెల్లి వరంగల్ సభను విజయవంతం చేద్దామని సంకల్ప దీక్షతో టిఆర్ఎస్ ప్రజాతోత్సవం సభకు అందరూ కలిసికట్టుగా వచ్చి విజయవంతం చేయాలని. ప్రజలకు పిలుపునిస్తూ కెసిఆర్ పిలుపుతో పది లక్షల మంది ఈ సభకు రావడానికి స్వచ్ఛందంగా సిద్ధంగా ఉన్నారన్నారు. వరంగల్ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభ నిర్వహణ ఉంటుందని ప్రజలు రైతులు కార్మికులు అర్చకులు స్వచ్ఛందంగా రావడానికి పోటీ పడుతున్నారన్నారు. 24 ఏళ్ల క్రిందట రాష్ట్ర సాధన లక్ష్యంగా పెట్టుకుని 25 ఏళ్ల అడుగుపెడుతున్న శుభ సందర్భం ఇది భారతదేశంలో ఎన్నో ప్రాంతీయ పార్టీలు వెలిసి వెళ్లిపోయాయని మన రాష్ట్రంలో రెండు పార్టీలు మాత్రమే 25 వసంతాలు పూర్తిచేసుకున్నాయని మన టిఆర్ఎస్ పార్టీ ప్రపంచం మెచ్చే విధంగా కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు పోరాడి 10 సంవత్సరాల అధికారంలో ఉండి అనేకమైన సంక్షేమ పథకాలు పితాభివృద్ధి దేశానికే అన్నం పెట్టే విధంగా మన బిఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో పార్టీ పూరుడు పోసుకుందని. అన్ని వర్గాల ప్రజలు మద్దతు ప్రజల ఆశీర్వాదంతో మన రాష్ట్రంలో వెలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పూజారి కిషోర్. బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు నరడ్ల అశోక్. బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చిలుముల రాంబాబు. మాజీ సర్పంచ్ దుర్గం నారాయణ. కావేరి నర్సింగరావు. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యేసే మార్గం..యేసే సత్యం..యేసే జీవం

**సువార్త ఉజ్జీవ మహాసభలలో బ్రదర్ విజయ్ కుమార్**





**తల్లాడ/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):** ప్రేమ,కరుణ,దయ,త్యాగం,సేవ,పాప క్షమాపణలకు ప్రతిరూపమే యేసు అని బ్రదర్ విజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం మండలలో ని కుర్నవల్లి గ్రామంలోని మహా ఘనుడు ప్రార్థన మందిర ఆవరణంలో మహాగణుడు అపోస్తులిక్ మినిస్ట్రీస్ ద్వారా యేసుక్రీస్తు సువార్త ఉజ్జీవ మహాసభలను జీసస్ పాస్టర్ ఫెలోషిప్,యూనిటీ పాస్టర్ సహకారంతో నిర్వహిస్తున్న ఉజ్జీవ మహాసభల చివరి రోజు కంచికచర్ల ప్రాంతం నుండి హార్మోన్ మినిస్ట్రీస్ ద్వారా బ్రదర్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సువార్తను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన ఉపదేశిస్తూ విశ్వ మానవ పాపాలను తన పరిశుద్ధ రక్తంతో కడిగి వేసి పాప క్షమాపణ కలిగించేందుకు వచ్చిన మహనీయుడు యేసయ్య అని తెలియజేశారు.మానవ రూపంలో పుట్టి,దాసుని స్వరూపాన్ని ధరించి,తనను తానే రిక్తునిగా చేసుకొన తలచి ఈ లోకానికి వచ్చిన దైవ కుమారుడే యేసు అని,లోక రక్షకుడైన యేసు మార్గాన్ని అందరూ అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహాఘనుడు ప్రార్థన మందిర పాస్టర్ ఏసురత్నం,కన్వీనర్ కె.కృపానందం, చుట్టుపక్కల గ్రామాలలోని ప్రార్థన మందిరం పాస్టర్లు,సంఘస్తులు కుటుంబరావు,మౌనిక,రవి,ప్రేమ్ కుమార్, చలపతి,ప్రసాద్, సురేష్, వసంతరావు,విగ్నేశ్వర్ రెడ్డి, ప్రకాష్,రమణ,వెంకటేశ్వర్లు,దైవ సేవకులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

## -సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు

**నర్సంపేట/ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలిసీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ఉన్న ప్రజాసమస్యలు పరిష్కారం చేయాలనీ,ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వలని పట్టణంలో నీటి ఎద్దటి ని నివరించాలని పేదలు గుడిసెలు వేసుకున్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు, నర్సంపేట పట్టణంలో పేదలు ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పరిస్థితులలో ఉన్నారు, చుట్టూ పరదలు కట్టుకొని రేకులు వేసుకొని నివాసం ఉంటున్న పరిస్థితి ఉంది స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని స్థోమత లేక కిరాయి ఇండ్లలో నివసిస్తున్న




పరిస్థితి ఉందన్నారు స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ అన్నారు, అదేవిధంగా రేషన్ కార్డు ఉన్నవారికే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామనే ఆలోచనని విరామించుకోవాలని అన్నారు గడిచిన 10 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు లేనటువంటి పరిస్థితి పట్టణంలో నివసిస్తున్న అనేకమందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు అందువలన ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలకు దూరం అవుతున్న పరిస్థితి ఉంది, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, పట్టణంలో వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వికలాంగులలు అనేకమంది సంవత్సరం క్రితం పెన్షన్ కి దరఖాస్తు చేసుకున్నారు వారికి మంజూరు చేయడంలో నిర్లక్ష్యం జరుగుతుందని అన్నారు నర్సంపేట పట్టణంలో మంచినీటి ఎద్దడి ఏర్పడుతుంది నాలుగు, ఐదు రోజులకి ఒక్కసారి నల్లాలు వస్తున్నాయి దీని వలన ప్రజలు నీళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు దూర ప్రాంతాల నుండి నీళ్లు తీసుకొస్తున్న పరిస్థితి ఉందన్నారు నర్సంపేట పట్టణంలో పేదలు వేసుకున్న గుడిసేల కాలనీలో మంచినీరు, కరెంట్, స్ట్రీట్ లైట్స్, లేక ఇబ్బందులు పడుతున్నారని వారిని పట్టించుకోవడంలో మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నారని అన్నారు ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేకపోతే పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు,

ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ కంది కొండ రాజు, ఇప్ప సతీష్ కలకోట అనిల్, ఎండీ ఫరిదా వజ్జంతి విజయ, ఉదయగిరి నాగమణి,బిట్ర స్వప్న రుద్రరపు లక్ష్మి, పట్టణ నాయకులు జగన్నాధం కార్తీక్,బి లక్ష్మి గణిపాక విలియం కేరి, , దాసరి నరేష్ లక్క రాజు, మోలుగురి రాజు, యాకయ్య, ఐటిపాముల వెంకన్న,ఎల్లయ్య, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.



# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## -బాల్నే వెంకన్న





**చెన్నారావుపేట/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని చెన్నారావుపేట బీఆర్ఎస్ పార్టీ మండల బాధ్యుడు బాల్నే వెంకన్న పిలుపునిచ్చారు. ఈనెల 27న ఎలుకతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని చెన్నారావుపేట బీఆర్ఎస్ పార్టీ మండల బాధ్యుడు బాల్నే వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మరాయన్ పాడ్ , పాపయ్యపేట గ్రామాలలో రజతోత్సవ సభ సన్నాక సమావేశాలు ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆటో యూనియన్ సభ్యులను, గౌడ కుల సంఘం నాయకులను కలిసి బీఆర్ఎస్ సభకు అందరూ కలిసి రావాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కా అశోక్, పాపయ్య పేట గ్రామ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్ గౌడ్, కొండవీటి ప్రదీప్, ముల్క సాంబయ్య, అమ్మ రాజేష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

## -క్లస్టర్ ఇన్చార్జి మోటూరు రవి



**నర్సంపేట/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):** బి ఆర్ ఎస్ పార్టీ 27 న నిర్వహించే బహిరంగ సభ ను జయప్రదం చేయాలని నర్సంపేట రూరల్ క్లస్టర్ ఇన్చార్జి న్యాయవాది మోటురి రవి అన్నారు. శుక్రవారం గుంటూర్ పల్లి గ్రామ%శీ%లో గ్రామ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ గద్దం కొమురయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు శ్రీను,కొంగర సుబ్బారావు,చుండు లక్ష్మయ్య,మాజీ వార్డు సభ్యులు చిన్నపెల్లి పూర్ణ కుమార్,చుండు నవీన్,బిమినేని శ్రీకాంత్,అకినపెల్లి రాజు,రోశయ్య,అనిల్ మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సత్తుపల్లి బంద్ కు బిజెపి పిలుపు



**సత్తుపల్లి/ఏప్రిల్25(జర్నలిస్టు వార్త):** జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ నేడు శనివారం బిజెపి పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు సత్తుపల్లి బంద్ కు పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో వ్యాపారులు స్వచ్ఛందంగా వ్యాపార సముదాయాలను మూసివేసి ఉగ్రదాడిలో అమరులైన కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. ప్రజలందరూ ఈ బంద్ కు సహకరించాలని కోరారు. అదేవిధంగా హిందూ సంఘాలు, హిందూ సోదరులు, స్థానికులు, అందరూ కూడా ఈ బంద్ లో పాల్గొని ఉగ్రదాడిలో మరణించిన కుటుంబాలకు మేమున్నాం అనే ధైర్యం కల్పించాలని అందుకే అందరూ ఈ స్వచ్ఛంద బంద్ లో పాల్గొనాలని కోరారు.

# బీఆర్ఎస్ పార్టీ దిమ్మె ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.



**సత్తుపల్లి/ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** ఈనెల 27న చలో వరంగల్ సన్నాహక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల నాయకులు టివి రామారావు అధ్యక్షతన ఎడ్ల బంజర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన పార్టీ దిమ్మెను ఆవిష్కరించి పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం టి.వి రామారావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకట వీరయ్య మాట్లాడుతూ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు, బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని, ప్రజా సమస్యల పట్ల బీఆర్ఎస్ పోరాట గళం విప్పుతుందన్నారు. వరంగల్ ఎల్కతుర్తి వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరుగుబాటు బావుటా ఎగరవేసే సమయం ఆసన్నమైందని, మండలం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని ఆయన కోరారు. కాశ్మీర్ పెహగమలో జరిగిన ఉగ్రదాడి అమానవీయ ఘటనని బీఆర్ఎస్ పార్టీ తరఫున ఈ దాడిని ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇటువంటి దుశ్చర్యకు భారత ప్రభుత్వం తగిన రీతిలో సమాధానం చెప్పాలని, మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి నిరసన తెలుపుతూ కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు మాజీ జెడ్పీటీసీ చక్కిలాల మోహన్ రావు,లక్కినేని వినీల్, చక్కిలాల లక్ష్మణ రావు, చెలికాని నీలాద్రి బాబు, కోటగిరి సుధాకర్ బాబు, వంగా గిరిజా, వేణు బాబు, ఏటుకూరి చినబాబు, వెంకటప్పయ్య, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలులో రైతుల ఆవేదన చాలా ఉంది

## ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదు - భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు







**భూపాలపల్లి/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):** ధన్యం కొనుగోలులో రైతుల ఆవేదన చాలా ఉందని, ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శు క్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, డిఆర్డీఏ, సహకార, వ్యవసాయ, సింగిల్ విండో చైర్మన్, ట్రాన్స్ పోర్టర్లుతో యాసంగి దాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి దగ్గర సమస్యలున్నాయని, సరిదిద్దుకోవాలని సూచించారు. నేను రైతుల పడుతున్న ఇబ్బందులు చెపుతున్నానని, పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులు ప్రశ్నిస్తే జవాబులు చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని, రైతులకు నష్టం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయడం లో ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో జరిగే సంఘటనలు తాను చెప్తున్నానని రైతులను ఇబ్బందులు పెడితే ఈ ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. గన్ని బస్తాలు తగ్గించి ఇస్తున్నారని సింగిల్ విండో చైర్మన్లు ఎమ్మెల్యే దృష్టికి తేగా తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డిఎం ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో పరదాలు, టార్పాఫలిన్లు, కాంటాలు ఇవ్వడం లేదని అలాట్మెంట్ కూడా చేయడం లేదని తక్షణమే ఇవ్వకపోతే చర్యలు తీసుకుంతామని హెచ్చరించారు. తప్పులు జరుగుతే ఎందుకు చర్యలు తీసుకోవద్దని ఆయన ప్రశ్నించారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి సకాలంలో దాన్యం రవాణాలో ఇబ్బందులు వస్తే బ్లాక్ లిస్టులో పెడతామని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లును హెచ్చరించారు. ధాన్యం రవాణా వాహనాలకు జీపీఆర్ఎస్ పెట్టాలని, ఆర్టిఓ ద్వారా తనిఖీ చేపిస్తామని తెలిపారు. అన్ని వాహనాలు నంబర్లతో సహా డ్రైవర్ ఫోన్ నంబర్లు ఇవ్వాలని సూచించారు. ధాన్యం కొనుగోలు జరిగి ట్రక్ షీట్ ఇచ్చిన తరువాత రైతులకు భాద్యత లేదని, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లదే భాద్యతని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, డిఆర్డివో నరేష్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, సింగిల్ విండో చైర్మన్లు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణులు రజతోత్సవానికి భారీగా తరలి రావాలి

## : మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ శ్రేణులు రజతోత్సవానికి భారీగా తరలిరావాలి: మాజీ ఎమ్మెల్యే సండ్ర పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు.

ముందుగా కాశ్మీర్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడిలో అమరులు అయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు.

అనంతరం వారు మాట్లాడుతూ: ఈ నెల 27న నిర్వహించనున్న రజతోత్సవ సభను ఘన నిర్వహించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాసంగి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని. ఇవాళ ఏ రూట్ లో వెళ్లిన కుడా ధాన్యంతో నిండిపోయాయని. మండుటెండలో రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఒక పక్క ఆకాశం వైపు రెండో పక్కన ప్రభుత్వం వైపు చూస్తున్నారని, కానీ ఈ ప్రభుత్వం రైతులకు వైపు మాత్రం చూడటలేదని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో కొండపల్లి లో మిల్లుకు తీసుకువెళ్లి ఇప్పటివరకు మూడు రోజులైనా ధాన్యం దిగుమతి అవ్వలేదన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలం పుల్లయ్య బంజర కొనుగోలు కేంద్రంలో లక్ష బస్తాల ధాన్యం ఈరోజుకి ఉన్నాయన్నారు. పెనుబల్లి మండలం ఏనుగట్లలో బీఆర్ఎస్ వల్ల ధాన్యం కాటా వేయడానికి వీల్లేదు అని గొడవ చేస్తున్నారనితెలిపారు. బస్తాలు సక్రమముగా ఇవ్వడం లేదని, బస్తాలను ఇందిరమ్మ కమిటీలకు అప్పచెప్పారన్నారు. కింటాకి 7 కేజీల తరుగు తీస్తున్నారు. మిల్లర్లు దగ్గర రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. డీసీఎంఎస్ కు యంత్రాంగం లేకపోయినా ఆ పేరుపైన కొనుగోలు కేంద్రాలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను నడుపుతున్నారని. ఐకెపి సెంటర్లను వాళ్ళ కంట్రోల్లో పెట్టుకుని మేము చెప్పిన వాళ్లకే బస్తాలను ఇవ్వండి, మేము చెప్పిన వాళ్ళకి కాటాలు వేయండి అని చెప్పే ఒక తప్పుడు పద్ధతి గతంలో ఎన్నడు లేని విధముగా ఇవాళ వరి ధాన్యం కొనుగోలులో రాజకీయ జోక్యం ఎక్కువై.. గ్రామస్థాయి నాయకత్వం మా ఇంటికి వస్తే తప్ప మేము బస్తాలు ఇవ్వలేమనే పరిస్థితుల్లో ఇవాళ రైతాంగాన్ని ఒక దిక్కుతోచని స్థితికి నెట్టి వేసిన స్థితి ఈరోజు ఖమ్మం జిల్లాలో కనబడుతుందని.

జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని రైతుబంధు వేయలేదు, రుణమాఫీలో ఫెయిల్ అయ్యారు కనీసం రైతు సొంతంగా పండించుకున్న ధాన్యం కొనుగోలు పైన అయినా దృష్టి పెట్టండని ఈవేదిక ద్వారా జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు పైన సమీక్ష లేదని. అసలా ఈ ధాన్యం కొంటారు లేదో అనే ఆవేదనతో రైతాంగం ఉన్నారని. కొన్న ధాన్యానికి కూడా నెల రోజులు అవుతున్న ఎకౌంట్లో డబ్బులు పడలేదని. బస్తాలు సక్రమంగా ఇచ్చే పరిస్థితి లేదు. మిల్లర్స్ మీద దృష్టి లేదు. తక్షణమే రైస్ మిల్లర్లకు కొనుగోలు కేంద్రాలకు అనుసంధానం చేసి, బస్తాలను రాజకీయ జోక్యం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలులో రాజకీయ నాయకులు జోక్యం ఎందుకని, ఇందిరమ్మ కమిటీల పాత్ర ఎందుకు అని ప్రశ్నించారు.

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..


# నేడు భూ భారతి కొత్త చట్టం పై అవగాహన సదస్సు

## - కన్నాయిగూడెం. ఎంఆర్వో వేణుగోపాల్.



**ములుగు/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):** నేడు భూ భారతి కొత్త చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని కన్నాయిగూడెం. ఎంఆర్వో వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి (కొత్త ఆర్ఓఆర్ చట్టం 2025) పైన అవగాహన కల్పించడం కొరకు నేడు నేడు శనివారం మధ్యాహ్నం 2.00 గంటలకు రైతు వేదిక కన్నాయిగూడెము నందు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని కన్నాయిగూడెం మండల తహశీల్దార్ వేణుగోపాల్. తెలిపారు. ఈ సదస్సుకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్. టి ఎస్. అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ), రెవెన్యూ డివిజనల్ అధికారి, ములుగు జిల్లా అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. కావున కన్నాయిగూడెము మండల పరిధి లోని ప్రజలు. రైతులు. రైతు నాయకులు. ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సు ను విజయవంతం చేయగలరని కన్నాయిగూడెం. తహశీల్దార్ వేణుగోపాల్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పర్వతగిరి/ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో విగ్నేశ్వర గ్రామం సంఘం అధ్యర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ వెంకటస్వామి ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ ద్వారా పట్టిన తరువాతనే కాంట వేయాలని అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లో పోసిన వెంటనే ఆధార్, బ్యాంకు ఖాతా నెంబర్, ఫోన్ నెంబర్ పట్టా పాసుబుక్ జిరాక్స్ కాపీలు సెంటర్ వారికి అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 72గంటలలో రైతులకు డబ్బులు పడే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగుంటి శ్రీనివాస్, చలపతి రావు, రతన్ రావు, పంచాయతీ కార్యదర్శి సరిత, సీసీ వర్కల సుధాకర్, రైతులు, హమాలీ, వివో అధ్యక్షులు దివ్య, రమాదేవి వి ఓ ఏ లు రాజయ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# 8న విశాఖలో తలసేమియా రన్

## ఎన్టీఆర్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి



విజయవాడ,**ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** త్రలసేమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. తలసేమియా బాధితులకు అండగానిలవాలని సంకల్పించామని అన్నారు. విజయవాడలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ గొప్ప లక్ష్యం కోసం ఈ రన్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో పాల్గొని తలసేమియా బాధితులకు అండగా వుంటామన్న భరోసా కల్పిద్దామని పిలుపునిచ్చారు. ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, విపత్తు నిర్వహణ, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు చేస్తున్నాం. చాలా మందికి తలసేమియా వ్యాధి గురించి అవగాహన ఉండదు. ఈ వ్యాధి బాధితుల కోసం 25 పడకలతో తలసేమియా సెంటర్ ప్రారంభించాం. ఈ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి నెలా రక్త మార్పిడి చేయాలి. మనం చేసే గొప్ప సేవ రక్తదానమే.. అందరూ 4 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి. తలసేమియా బాధితుల కోసం ఈ రన్‌లో పాల్గొని వారికి భరోసా కల్పిద్దాం. ఒక్క పరుగు వంద జీవితాల్లో వెలుగునిస్తుంది'అని భువనేశ్వరి అన్నారు.

--------------

# మంత్రి పొంగులేటి పిఎల పేరుతో వసూళ్లు

## ఇదరిని అరెస్ట్ చేసిన పోలీసులు



హైదరాబాద్,**ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** (ఈజీమనీకి అలవాటు పడి సైబర్ మోసాలకు పాల్పడే వారు కొందరైతే.. మరికొందరేమో పొలిటికల్ లీడర్స్ ను అడ్డం పెట్టుకుని సంపాదించాలని చూస్తుంటారు. తప్పు చేస్తే ఎప్పటి-కై-నా దొరకాల్సిందే కదా.. ఇదే రీతిలో ఇద్దరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డీ పర్సనల్ అసిస్టెంట్స్ మంటూ అమాయకులను మోసం చేస్తున్నారు. చివరికి వీరి బాగోతం బట్టబయలు కావడంతో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( 34), మచ్చ సురేష్ ( 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పీఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుంచి తన పీఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 /040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

--------------

# మలేరియా నివారణ మనందరి బాధ్యత

## - కన్నాయిగూడెం. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్



**ములుగు/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):**మలేరియా నివారణ మనందరి బాధ్యత అని కన్నాయిగూడెం. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం. కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్. ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. మలేరియా మనతో అంతం అవుతుంది తిరిగి పెట్టుబడి పెట్టండి తిరిగి ఊహించుకోండి తిరిగి రగిలించండి డబ్ల్యూహెచ్ఓ పిలుపుమేరకు 2030. సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు కలిసి పనిచేద్దాం. దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకుందాం. మలేరియాను తరిమికొడదాం ఇంటి పరిసరాలలో నీటిని నిలువలు లేకుండా ఉంచుదామన్నారు. ప్రతి మంగళవారం. మరియు శుక్రవారం డ్రైడే గా పాటిద్దాం నినాదాలతో గ్రామంలో ర్యాలీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ అన్మిష. హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత. హెల్త్ సూపర్వైజర్ రమణకుమారి. ల్యాబ్ టెక్నీషియన్ సురేష్. హెల్త్ అసిస్టెంట్ భాస్కరరావు. లక్ష్మినారాయణ ఏఎన్ఎంలు సబిత. కవిత. ఊర్మిళ. ఆశాలు ఆరోగ్య సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి/ఏప్రిల్25(జర్నలిస్ట్ వార్త):మండలంలోని వాంకుడోత్ తండా గ్రామంలో వాంకుడోత్ నితిన్ ఇంట్లో ఏర్పాటు చేసిన హనుమాన్ పూజ కార్యక్రమంలో శుక్రవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి,ఐత రా%శీ%చందర్, చందు రామ్, నేతవత్ శ్రీధర్,సజ్జన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఉండాలి

## - వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. సాంబశివరావు







**వరంగల్/ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది భాగస్వామ్యంతో వరంగల్ పోచమ్మ మైదాన్ కూడలి నుంచి కెమిస్ట్రీ భవన్ వరకు ప్లకార్డ్స్ చేత పట్టుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. తరువాత పోచమ్మ మైదాన్ కెమిస్ట్రీ భవన్లో జరిగిన అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం నినాదం మరింత పట్టుదలతో సమిష్టి కృషి ద్వారా సమాజ భాగస్వామ్యంతో 2030 సంవత్సరం వరకు మలేరియా రహిత సమాజాన్ని సాధించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని గత అనుభవాల దృష్ట్యా వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో మలేరియా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని, ఇంటింటి జ్వర సర్వేలు చేపట్టి వ్యాధి పీడితుల నుండి రక్త నమూనాలు సేకరించాలని తెలిపారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా ప్రజలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని తెలిపారు. మలేరియా నివారణ చర్యలలో భాగంగా నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆంటీ లార్వల్ ఆపరేషన్ చేపట్టాలని కోరారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతలో భాగంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత చర్యలు పాటించి వ్యాధుల నుండి స్వీయ రక్షణ పొందాలని కోరారు. కీటక జనిత వ్యాధుల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆచార్య పతి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో వైద్య సిబ్బంది కలిసి పని చేయాలన్నారు. వ్యాధులు నమోదైన ప్రాంతాలలో విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి, వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ అర్చన, వైద్యాధికారులు డాక్టర్ భరత్, డాక్టర్ యశస్విని, అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య, డిఎంఓ రజిని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇంచార్జ్ అసిస్టెంట్ మలేరియా అధికారి మాడిశెట్టి శ్రీనివాస్, అజయ్, విజయేంద్ర కుమార్ హెల్త్ సూపర్వైజర్లు మధుకర్, సదానందం, అంజద్ అలీ, నర్సమ్మ, వైద్య సిబ్బంది నాగరాజు, మురళి, సత్యనారాయణ, చక్రపాణి, కుమార్, కోర్నేల్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, ఆశాలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు



న్యూఢిల్లీ,**ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** క్రొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి జస్టిస్ బీఆర్. గవాయి ధర్మాసనం ఆదేశాలు

ఇచ్చింది. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంపై తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి సూచించింది. కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై ప్రైవేటు మత్స్యకారుల సంఘం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు ఇచ్చింది. ఏపీ వెట్ ల్యాండ్ స్టేట్ అథారిటీ సుప్రీంకోర్టు ఆదేశాలను సరిగా అమలు చేస్తున్నారో లేదోనని నివేదిక ఇవ్వాలని చెప్పింది. కొల్లేరు సరిహద్దులను పరిశీలించాలి, నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు స్టాండింగ్ కమిటీ-తీర్మానాలను, కొల్లేరు సరిహద్దులపై ఆర్ సుకుమార్ కమిటీ- ఇచ్చిన నివేదికను పరిశీలించి సమస్యను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని సూచించింది. వన్యప్రాణుల సంరక్షణ చట్టంకు అనుగుణంగా కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యం నోటిఫై చేశారా ? కొల్లేరులో ఉన్న ప్రైవేటు భూ యజమానుల హక్కులను ఎలా సెటిల్ చేశారు. 12 వారాల్లోగా సుప్రీంకోర్టులో నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.

# పోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

## మాజీ ఐజి ప్రభాకర్ రావుబెయిల్ పిటషన్‌పై విచారణ



హైదరాబాద్,**ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** ( తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆయన తరఫున ప్రముఖ న్యాయవాది సి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ముందస్తు బెయిల్ ఇస్తే వెంటనే హైదరాబాద్ వస్తారని కోర్టుకు వివరించారు. ఆయన 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో పని చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వివరించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు ముందస్తు బెయిల్ పొందారని, అందువల్ల ప్రభాకర్‌రావుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సాక్ష్యాలను ధ్వంసం చేశారన్నది నిజం కాదని వాదించారు. పోలీసుల తరఫున సిద్ధార్థ్ లూద్రా వాదనలు వినిపించారు. 65 ఏళ్ల వయసుందన్న సాకుతో ప్రభాకర్‌రావు దర్యాప్తు నుంచి తప్పించుకోలేరన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు- పూర్తి ఆధారాలు ఉన్నాయని, హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి నీళ్లలో పడేసినట్లు దర్యాప్తులో తేలిందని లూద్రా న్యాయస్థానానికి వివరించారు. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..
శనివారం 26 ఏప్రిల్ 2025

# ప్రత్యేక అలంకరణలో ఉమాదేవి అమ్మవారు



**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారి వెలసిన ఓంకార క్షేత్రంలో ఉమాదేవి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఆలయ అర్చకులు చక్రపాణి అమ్మవారిని వివిధ రకాల పూలమాలలు, నిమ్మకాయల మాలలు, మెడలో హారంతో ప్రత్యేక అలంకరణ చేశారు. కాగా ఓంకార క్షేత్రానికి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలోని పంచభూగ్గల కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భక్తులు కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి వెళ్లి అక్కడ అన్నపూర్ణాదేవి, అద్దాల మండపంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆశ్రమానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు.

## అమాయక ప్రాణాలతో చెలగాటమాడుతున్న
# ఉగ్రవాదులది పిరికిపంద చర్య

**టియూడబ్ల్యుజే రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్**

**జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జర్నలిస్టుల నివాళి**



**పెద్దపల్లి ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఉగ్రవాదులది పిరికి పంద ల చర్య అని టియూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టులు శుక్రవారం కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి దుఃఖంలో పాలుపంచుకుంటున్నామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశాభివృద్ధికి, మానవత్వానికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జమ్మూ కాశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చింతకింది చంద్రమొగిలి, గుడ్ల శ్రీనివాస్, యండీ.గౌస్ పాషా, ప్రవీణ్ రెడ్డి, వీరమల్ల విద్యాసాగర్ రావు, పంది కుమార్, ముత్యాల కృష్ణమూర్తి, కొలిపాక కృష్ణ, మోదుంపల్లి సాగర్, ఈదునూరి జైపాల్, తిరుమల సురేష్, మోలుగూరి కమల్, జాపతి సంజీవ్, కన్నూరి ఆంజనేయులు, యండీ.ఇబ్రహీం, మాజీద్ పాషా, యండీ.వలీ పాషా, తిరుపతి, కొలిపాక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సెలవులతో యాదగిరిగుట్టలో పెరిగిన రద్దీ



యాదగిరిగుట్ట,**ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ బాగా పెరిగింది. సెలవుల కారణంగా భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. దీంతోఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వేసవి సెలవుల దృష్ట్యా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులుతీరారు. ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండకింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్టాండ్ ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొంది. మరోవైపు జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ముందస్తుగా దేవస్థానం తమ భద్రతా బలగాలను అప్రమత్తం చేసినట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..

**ఇంటి నిర్మాణ ప్రతి దశలో ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది..**

**ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల..**

**4 విడతలలో ఇందిరమ్మ ఇండ్లకు నిధుల విడుదల..**

**భూ హక్కులపై రైతన్నలకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**





**పెద్దపల్లి ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మరియు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాశన సభ్యులు విజయ రమణ రావు గారు ప్రారంభించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారితో మరియు అదనపు కలెక్టర్ డి.వేణు గారితో కలిసి పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంవిజయరమణ రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల అందించాలని లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని , ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అయన అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కట్టించామని ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. పేదలకు 4 విడత లలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు , ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ గారు రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల, ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 20 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పేదల అభివృద్ధికి కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి.గంగయ్య,ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్, ఎంపీడీఓ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

**మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు -వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు**



సిద్దిపేట**ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు-చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

**ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

**మైనారిటీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన గత ప్రభుత్వం**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**ఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ను ప్రారంభించిన మంత్రి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్**



**అమరావతి ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ సమావేశపు భవనంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనారిటీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియకు సంబంధించి ఆన్లైన్ బెనిఫిషియరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం( ఓబిఎంఎంఎస్ ) వెబ్ సైట్ ను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తో కలిసి మంత్రి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి వరకు, దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రుల సారధ్యంలో రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. వేలాది మసీదులు, దర్గాలు, కబరస్థాన్లు, చర్చిలు తదితర మైనారిటీ ప్రాధాన్యత నిర్మాణాలకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన ఘనత తమదేనని పేర్కొన్నారు.గతంలో తమ ప్రభుత్వం మంజూరు చేసిన మైనారిటీ సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా ఐదేళ్ల గత ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య ధోరణితో మైనారిటీలను చిన్నచూపు చూసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము ఇచ్చిన హామీల మేరకు మైనారిటీల సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా కార్యాచరణతో కూడిన చర్యలను చేపట్టడం జరిగిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్లు, పాస్టర్లకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం చెల్లింపులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసి వారి వారి బ్యాంకు ఖాతాల్లో ఆన్లైన్ ద్వారా నేరుగా జమ చేసినామని, మైనార్టీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసిందే తప్ప, వారి సంక్షేమం కోసం పైసా విదిల్చలేదని మంత్రి ధ్వజమెత్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మైనార్టీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాలను కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్లో రూ. 169.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇన్దుకు దాదాపు సమానంగా రూ. 173.02 కోర్ట్లు బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, మొత్తం రూ.342.52 కోట్లు అర్హులైన మైనారిటీల స్వయం ఉపాధికి ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ మరియు ఉపాధి కోసం అదనంగా మరో రూ. 24 కోట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అర్హులైన వారంతా ఆర్థిక అభివృద్ధి సాధన కోసం ఉపాధి రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

### ఓబిఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోండి

**- మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్**

మైనారిటీల స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రుణ సౌకర్యాన్ని పొందేందుకు ఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ను ఉపయోగించుకొని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ మే 25 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. మండల స్థాయి, పురపాలక స్థాయి స్క్రీనింగ్, సెలక్షన్ కమిటీలు ఎంపిక చేసిన తర్వాత సదరు బ్యాంకుల్లో లబ్ధిదారుడికి రెండు బ్యాంక్ ఖాతాలు, నాన్ ఆపరేటివ్ ఎస్ బి అకౌంటు, జీరో బ్యాలెన్స్ లోన్ అకౌంట్ తెరువపడతాయని అన్నారు. జిల్లాల వారీగా ఆయా జిల్లాల కలెక్టర్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన అనంతరం రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్లు రుణాలు విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రుణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాక వాటికి జియో ట్యాగింగ్ కూడా చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏ ఒక్కరికి రుణం మంజూరు చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 20,833 మందికి స్వయం ఉపాధి రుణాలు ఇస్తున్నామని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ముస్తాక్ అహ్మద్ కోరారు.

## మోదీ, చంద్రబాబు నాయకత్వంలో
# మరింత అభివృద్ధి

**పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్**



**సొంత నియోజకవర్గంపై పవన్ కల్యాణ్ దృష్టి ఆసుపత్రిని మరింత అప్ గ్రేడ్**

పిఠాపురం **ఏప్రిల్ 25(జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, పిఠాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచుతూ చేపట్టిన నిర్మాణ పనులకు ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా హాజరయ్యారు.

# రైజర్స్ రేసులోనే

**ఆదుకున్న ఇషాన్, కమిందు చెన్నై ఆశలు గల్లంతే**

**హర్షల్‌కు నాలుగు వికెట్లు**

**1 చెపాక్‌లో తొలిసారి చెన్నైని ఓడించిన సన్‌రైజర్స్**





చెన్నై: ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఇరు జట్లదీ కచ్చితంగా గెలిచి తీరాల్సిన పరిస్థితి. ఈ దశలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కాస్త తడబడినా కీలక విజయం అందుకుంది. ఇషాన్ కిషన్ (34 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 44), కమిందు మెండిస్ (22 బంతుల్లో 3 ఫోర్లతో 32 నాటౌట్) సమయోచిత బ్యాటింగ్‌తో 5 వికెట్ల తేడాతో గట్టెక్కించారు. అటు సొంత మైదానంలోనూ చెన్నై సూపర్ కింగ్స్ మరోసారి చేతులెత్తేసింది. బౌలర్లు కాస్త ఆశలు రేపినా.. చివర్లో తడబాటుతో చెపాక్‌లో వరుసగా నాలుగో ఓటమిని చవిచూసింది. దీంతో ధోనీ సేన మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లో గెలిచినా ప్లేఆఫ్స్ బెర్త్ కష్టమే. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా చెన్నై 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. బ్రెవిస్ (25 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సర్లతో 42), ఆయుష్ మాత్రే (19 బంతుల్లో 6 ఫోర్లతో 30), దీపక్ హుడా (21 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్‌తో 22) రాణించారు. హర్షల్‌కు 4, కమిన్స్, ఉనాద్కట్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో సన్‌రైజర్స్ 18.4 ఓవర్లలో 5 వికెట్లకు 155 రన్స్ చేసి నెగ్గింది. హెడ్ (19), అనికేత్ (19), నితీశ్ (19 నాటౌట్) ఆకట్టుకున్నారు. నూర్‌కు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హర్షల్ నిలిచాడు.

ఆరంభంలో తడబడినా..: స్వల్ప ఛేదన.. పైగా మంచు ప్రభావం కూడా ఎక్కువే ఉండడంతో సన్‌రైజర్స్ సునాయాసంగా మ్యాచ్‌ను ముగిస్తుందని అంతా భావించారు. కానీ స్లో పిచ్‌పై సీఎస్‌కే బౌలర్లు పట్టు వదల్లేదు. పరుగులను కట్టడి చేయడంతో పాటు వరుస విరామాల్లో వికెట్లు తీశారు. అయితే ఇషాన్‌తో పాటు మిడిలార్డర్‌లో కమిందు, నితీశ్ రాణించడంతో ఊపిరిపీల్చుకుంది. అంతకుముందు ఇన్నింగ్స్ రెండో బంతికే ఓపెనర్ అభిషేక్‌ను పేసర్ ఖలీల్ డకౌట్ చేశాడు. ఇక మరో ఓపెనర్ హెడ్‌ను అన్షుల్ బౌల్డ్ చేయడంతో పవర్‌ప్లేలో జట్టు 37/2 స్కోరు మాత్రమే చేసింది. ఆ తర్వాత ప్రమాదకర క్లాసెన్ (7)ను జడ్డూ అవుట్ చేయడంతో రైజర్స్ షాక్‌కు గురైంది. ఈ దశలో ఇషాన్‌కు జత కలిసిన అనికేత్ కాసేపు పోరాడాడు. చక్కగా కుదురుకున్న ఈ జోడీని నూర్ వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేర్చడంతో సీఎస్‌కే పోటీలోకి వచ్చినట్టయ్యింది. నాలుగో వికెట్‌కు వీరి మధ్య 36 పరుగులు జత చేరాయి. అయితే డెత్ ఓవర్లలో బౌలర్లు లయ తప్పడంతో రైజర్స్ పని సులువైంది. కమిందు, నితీశ్ ఇబ్బంది లేకుండా ఆడేస్తూ సులువుగా బౌండరీలు రాబట్టారు. దీంతో మరో 8 బంతులుండగానే మ్యాచ్ ముగిసింది.

ఆదుకున్న బ్రెవిస్: టాస్ కోల్పోయి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు బ్యాటింగ్ ఎప్పటిలాగే పేలవంగా సాగింది. వీరి ఇన్నింగ్స్‌లో మొదట ఓపెనర్ ఆయుష్ మాత్రే.. మధ్య ఓవర్లలో బ్రెవిస్ జోరు తప్ప చెప్పుకోవడానికేమీ లేదు. ఇక సీనియర్ ఆటగాళ్లు జడేజా (21), దూబే (12), ధోనీ (6) కీలక సమయాల్లో వెనుదిరగడంతో ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ రషీద్ (0)ను పేసర్ షమి అవుట్ చేయగా, సామ్ కర్రాన్ (9) వన్‌డౌన్‌లో బరిలోకి దిగాడు. మాత్రే జోరుతో పవర్‌ప్లేలో 50 పరుగులు సాధించింది. అయితే అప్పటికే వరుస ఓవర్లలో కర్రాన్, మాత్రే పెవిలియన్‌కు చేరారు. ఇక జడ్డూ పదో ఓవర్‌లో కమిందుకు చిక్కాడు. 74/4తో ఇబ్బందుల్లో పడిన జట్టును బ్రెవిస్ ఆదుకున్నాడు. మరో ఎండ్‌లో దూబే ఉన్నా రైజర్స్ బౌలర్లు కట్టడి చేశారు. కానీ సీఎస్‌కే తరఫున తొలి మ్యాచ్ ఆడిన బ్రెవిస్ మాత్రం తన సహజశైలిలో చెలరేగాడు. దీనికితోడు 12వ ఓవర్‌లో మూడు సిక్సర్లతో 20 పరుగులందించాడు. ఆ వెంటనే హర్షల్ ఓవర్‌లోనూ భారీ సిక్స్ బాదినా కమిందు కళ్లు చెదిరే క్యాచ్‌తో వెనుదిరగాల్సి వచ్చింది. ఆ తర్వాత భారీ షాట్‌కు వెళ్లి దూబే.. కాసేపటికే ధోనీ (6) పెవిలియన్‌కు చేరి ఫ్యాన్స్‌ను నిరాశపరిచారు. టెయిలెండర్లను హర్షల్ కుదురుకోనీయలేదు. చివర్లో దీపక్ హుడా కాసిన్ని పరుగులు జత చేయడంతో స్కోరు 150కి చేరగలిగింది



# అరుదైన ఘనత ముంగిట ధోనీ..

భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అరుదైన ఘనత ముందు నిలిచాడు. ఐపీఎల్లో భాగంగా శుక్రవారం చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో సీఎస్కే కెప్టెన్ గా వ్యవహరించబోతున్న ధోనీ.. టీ20 కెరీర్ లో అరుదైన మైలురాయిని చేరుకోనున్నాడు. భారత్ తరపున 400 టీ20 మ్యాచ్ లు ఆడిన నాలుగో క్రికెటర్ గా ధోనీ నిలవనున్నాడు. అందరికంటే అధికంగా, రోహిత్ శర్మ (456), దినేశ్ కార్తీక్ (407), విరాట్ కోహ్లీ (407) మాత్రమే ఇప్పటికి ఈ ఘనత సాధించారు. ఓవరాల్ గా 24వ ప్లేయర్ గా ఈ మైలురాయిని ధోనీ చేరుకోబోతున్నాడు. తన కెరీర్ లో టీమిండియా, సీఎస్కే, రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్, దేశవాళీ జార?ండ్ తరపున వివిధ టీ20 మ్యాచ్ లు ఆడాడు. ఇప్పటివరకు 399 మ్యాచ్ లు ఆడిన ధోనీ 38కిపైగా సగటుతో 7,566 పరుగులు చేశాడు. ఇందులో 28 అర్థ సెంచరీలు ఉండగా, అత్యధిక స్కోరు 84 నాటౌట్ కావడం విశేషం. అలాగే వికెట్ కీపర్ గా 318 డిస్మిసల్స్ లో పాలు పంచుకోవడం విశేషం. టీమిండియా తరపున ధోనీ దిగ్గజ కెప్టెన్ గా గుర్తింపు పొందాడు. జట్టుకు మూడు ఐసీసీ టైటిల్స్ అందించాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ లను అందించి, ఈ ఘనత సాధించిన తొలి భారత కెప్టెన్ గా నిలిచాడు. ఇక టీ20 ఫార్మాట్లో 5 ఐపీఎల్ టైటిల్స్, రెండు చాంపియన్స్ లీగ్ టైటిళ్లను సాధించాడు. 2008 నుంచి 2023 వరకు సుదీర్ఘంగా సీఎస్కే ను నడిపించిన ధోనీ.. మళ్లీ ఈ సీజన్ లో తప్పనిసరి పరిస్థితుల్లో కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించాడు. దీంతో 43 ఏళ్ల వయసులో కెప్టెన్ గా వ్యవహరించిన ప్లేయర్ గా ఐపీఎల్ రికార్డు నమోదు చేశాడు. ఇక ప్రపంచవ్యాప్తంగా అత్యధిక టీ20లు ఆడిన ప్లేయర్ గా వెస్టిండీస్ గ్రేట్ కీరన్ పొలార్డ్ (695) పేరిట ప్రపంచ రికార్డు ఉంది. అతను ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు మెంటార్ గా సేవలందిస్తున్నాడు. ఆ తర్వాత స్థానంలో విండీస్ కే చెందిన డ్వేన్ బ్రావో (582), పాకిస్థాన్ ప్లేయర్ షోయబ్ మాలిక్ 9557) పేరు ఉంది. ఇక శుక్రవారం మ్యాచ్ అటు ఎస్ఆర్ హెచ్, ఇటు సీఎస్కేలకు కీలకమైనది కావడం విశేషం. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు దాదాపుగా ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించినట్లే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక చేపాక్ లో ఈ మ్యాచ్ జరుగుతుండటం, ఇక్కడ సన్ రైజర్స్ ఎప్పుడూ గెలిచిన రికార్డు లేకపోవడంతో ఈ మ్యాచ్ లో విజయంపై సీఎస్కే ధీమాగా ఉంది.

# సచిన్ కొడుకు మరో క్రిస్ గేల్ అవుతాడు

**- యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్**

క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్ వారసుడు అర్జున్ తెందూల్కర్? ఇండియన్ జెర్సీలో ఆడితే చూడాలని చాలా మంది ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. అయితే దానికి ఇంకొంత సమయం పట్టేలా ఉంది. ఈ క్రమంలో టీమ్ఇండియా మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్?రాజ్ సింగ్ అర్జున్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. అర్జున్ బ్యాటింగ్‌పై ఎక్కువ ఫోకస్ చేస్తూ, యువరాజ్ దగ్గర శిక్షణ పొందితే మరో క్రిస్ గేల్ అవుతాడని యోగరాజ్ చెప్పాడు. డొమెస్టిక్ క్రికెట్ ఆడేందుకు అర్జున్ గోవాకు వెళ్లే ముందు తన వద్ద శిక్షణ పొందాడని యోగరాజ్ వెల్లడించాడు. అర్జున్ తన దృష్టిని బౌలింగ్ నుంచి బ్యాటింగ్‌కు మార్చాలని సూచిస్తున్నాడు. 'నేను అర్జున్‌కు బౌలింగ్‌పై తక్కువ దృష్టి పెట్టి, బ్యాటింగ్‌పై ఎక్కువ ఫోకస్ చేయమని చెప్పాను. సచిన్‌కి చాలా సన్నిహితుడైన యువరాజ్ అర్జున్‌కి కేవలం మూడు నెలలు శిక్షణ ఇస్తే అతడు మరో క్రిస్ గేల్‌గా మారగలడని నాకు నమ్మకం ఉంది' అని యోగ్?రాజ్ తెలిపాడు.'కొన్నిసార్లు బౌలర్లు స్ట్రెస్ ఫ్రాక్చర్లు వంటి దీర్ఘకాలిక గాయాలతో ఇబ్బంది పడతారు. ఇది వారి బౌలింగ్ చేసే సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది. అలాంటి సందర్భాల్లో బ్యాటింగ్ స్కిల్స్ మెరుగుపరచుకోవడం వల్ల ఆటగాడికి క్రికెట్‌లో రెండో అవకాశం లభిస్తుంది. ఇప్పుడు స్టార్ బ్యాటర్?గా కొనసాగుతున్న అభిషేక్ శర్మను పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ ఒకప్పుడు బౌలర్‌గా మాత్రమే చూసింది'‘కానీ యువరాజ్ అతని రికార్డులను చూసినప్పుడు అభిషేక్ ఆ సమయంలో అప్పటికే 24 సెంచరీలు చేశాడు. యువీ నాతో అభిషేక్‌ని చూడమని చెప్పాడు. కొంతమంది తమ సొంత కెరీర్‌పై దృష్టి పెట్టడం కంటే అసూయతో తప్పుడు సమాచారం ఇస్తారు. అభిషేక్ శర్మ విషయంలో అదే జరిగింది' అని యోగరాజ్ తెలిపాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో అర్జున్ ముంబయి ఇండియన్స్ (%వీ×%) స్క్వాడ్‌లో ఉన్నాడు. కానీ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అర్జున్‌ను మొదట 2021లో ముంబయి కొనుగోలు చేసింది. కానీ గాయం కారణంగా ఆ సీజన్‌కు దూరమయ్యాడు. చివరికి 2023లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఐదు ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. ఒక ఇన్నింగ్స్‌లో 9 బంతుల్లో 13 పరుగులు చేశాడు.



# విరాట్ అలా చేయకుండా ఉండాల్సింది

**- మాజీ క్రికెటర్ సురేశ్ రైనా**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ పలికినా, ప్రస్తుత ఐపీఎల్?లో సూపర్ ఫామ్?తో రెచ్చిపోతున్నాడు. రీసెంట్?గా చిన్నస్వామి వేదికగా రాజస్థాన్?తో మ్యాచ్?లోనూ అదిరే బ్యాటింగ్?తో అదరదగొట్టాడు. 42 బంతుల్లోనే 70 పరుగులతో రాణించి సత్తా చాటాడు. ఈ క్రమంలో విరాట్?పై మాజీ క్రికెటర్? సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. విరాట్ తొందరపడి టీ20లకు గుడ్? బై చెప్పాడని అన్నాడు. 2026 టీ20 వరల్డ్?కప్? వరకు అతడు ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు. 'టీ20 క్రికెట్?కు విరాట్ తొందరగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం అతడు మంచి రిథమ్?లో ఉన్నాడు. ఈ ఫామ్ చూస్తుంటే 2026 టీ20 వరల్డ్?కప్? వరకు కొనసాగాల్సిందని అనిపిస్తుంది. రీసెంట్?గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ బాగా ఆడాడు. ఫిట్?నెస్ మెయింటెనెన్స్?? కూడా పీక్స్?లో ఉంది' అని స్పోర్ట్స్? ఛానెల్?తో మాట్లాడిన రైనా విరాట్?పై ప్రశంసలు కురిపించాడు. కాగా, 2024 టీ20 వరల్డ్?కప్? ఫైనల్ తర్వాత విరాట్ పొట్టి ఫార్మాట్? క్రికెట్?కు గుడ్? బై చెప్పాడు.కాగా, రాజస్థాన్?తో మ్యాచ్?లో విరాట్ అరుదైన రికార్డు సాధించాడు. చిన్నస్వామి మైదానంలో 3500 టీ20 పరుగులు పూర్తి చేసుకున్న ప్లేయర్?గా రికార్డు సృష్టించాడు. విరాట్? 105 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయి అందుకున్నాడు. ప్రపంచ క్రికెట్‌లో టీ20 ఫార్మాట్‌లో ఒకే వేదికపై 3500 పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా విరాట్ ఘనత సాధించాడు. ఇప్పటివరకు బంగ్లాదేశ్ సీనియర్ ప్లేయర్ ముష్ఫికర్ రహీమ్ మిర్పూర్ మైదానంలో 3,373 పరుగులు చేశాడు. అతడు ఈ వేదికపై 136 ఇన్నింగ్స్ ఆడాడు. ప్రస్తుత ఐపీఎల్?లో విరాట్ పరుగుల వరద పారిస్తాన్నాడు. 9 మ్యాచ్?ల్లో 65 సగటుతో 392 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉండడం విశేషం. తాజాగా రాజస్థాన్ రాయల్స్?పై సూపర్ ఇన్నింగ్స్?తో ఆరెంజ్ క్యాప్? రేస్?లో రెండో స్థానంలోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్ 417 పరుగులతో టాప్?లో కొనసాగుతున్నాడు.

# 18వ సీజన్‌లో ఎన్నో రికార్డులు బ్రేక్

ఐపీఎల్ 2025లో సగం మ్యాచ్‌లు పూర్తయ్యాయి. దీంతో ప్లే ఆఫ్స్ రేసు తారాస్థాయికి చేరుకుంది. ఈ లీగ్‌లో కొన్నిసార్లు అత్యల్ప స్కోర్లు నమోదవుతుండగా, మరికొన్ని సార్లు ఫోర్లు, సిక్సర్లతో భారీ స్కోర్లు నమోదవుతున్నాయి. దీంతో రికార్డ్ బ్రేకింగ్ ఛేధనలు కూడా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో 18వ సీజన్‌లో ఎన్నో రికార్డులు బ్రేక్ అవుతున్నాయి. ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు కూడా నమోదవుతున్నాయి. ఒక ఓవర్‌లో 36 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు సాధించవచ్చని అందరికీ తెలిసిందే. కానీ, ఒకే ఓవర్‌లో 36 పరుగులకు రెట్టింపు కంటే ఎక్కువ వచ్చాయని మీకు తెలుసా? అవును, ఓ ఓవర్‌లో 77 పరుగులు వచ్చాయి. ఇందులో 8 ఫోర్లు, 6 సిక్సర్లు వచ్చాయి. ఇది ఓ ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో నమోదవ్వడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో కేవలం 2 ఓవర్లలోనే 94 పరుగులు నమోదయ్యాయి. ఇది క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది. ఈ మ్యాచ్ గురించి తెలియాలంటే, 1990 సంవత్సరంలోకి వెళ్లాల్సిందే. క్రైస్ట్‌చర్చ్‌లోని కాంటర్‌బరీ వర్సెస్ వెల్లింగ్టన్ మధ్య ఫస్ట్ క్లాస్ మ్యాచ్ జరిగింది. ఈ షెల్ ట్రోఫీ మ్యాచ్‌లో ఒక అద్భుతం జరిగింది. చివరి రోజున, కాంటర్బరీ గెలవడానికి 2 ఓవర్లలో 95 పరుగులు అవసరం. అంతా ఈ మ్యాచ్ గురించి ఆశ వదులుకున్నారు. కానీ, ఒక్క ఓవర్ మ్యాచ్ ఫలితాన్ని మార్చేసింది. వెల్లింగ్టన్ బౌలర్ బెర్ట్ వాన్స్ ఒక ఓవర్లో 22 బంతులు వేశాడు. ఇందులో 17 నో బాల్స్ ఉన్నాయి.

# వైభవ్ సూర్యవంశీ కి సెహ్వాగ్ కీలక సూచనలు

**- భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని హెచ్చరిక**

భారత క్రికెట్‌లో భవిష్యత్తు తరం ముద్ర వేస్తున్న తరుణంలో, రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కుడు వైభవ్ సూర్యవంశీపై భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కొన్ని కీలక సూచనలు చేశారు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐపీఎల్‌కు పరిచయమైన వైభవ్, తొలి బంతికే శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి సంచలనం సృష్టించాడు. ఆ తర్వాత అవేష్ ఖాన్ వేసిన మొదటి బంతికే మరో సిక్స్ కొట్టి తన ఆటతీరు మీద ప్రత్యేక శైలిని చూపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 34 పరుగులు చేసి ఆండ్రీ రస్సెల్, కార్లోస్ బ్రాత్‌వైట్ వంటి లెజెండ్స్ సరసన 'ఫస్ట్ బాల్ సిక్స్' ఘనతను సాధించాడు. అయితే సెహ్వాగ్ మాత్రం ఈ శుభారంభాన్ని చూసి అతను మోజులో పడకుండా, భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని హెచ్చరించాడు. సెహ్వాగ్ మాట్లాడుతూ, "ఒకటి లేదా రెండు మంచి ఇన్నింగ్స్‌లు ఆడిన వెంటనే చాలా మంది ఆటగాళ్లు తాము స్టార్ అయినట్టు భావిస్తారు. ఆ మోజులో పడి వారు స్థిరపడిపోవడం లేదు. బాగా ఆడినప్పుడు ప్రశంసలు వస్తాయి, కానీ బాగా ఆడకపోతే విమర్శలు వస్తాయి. ఇవన్నీ తెలిసీ, ఏ ఆటగాడైనా మతి తప్పకూడదు," అని అన్నారు. ఆయన సూచన మేరకు, వైభవ్ ఐపీఎల్‌లో 20 సంవత్సరాలు ఆడాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. విరాట్ కోహ్లీని ఉదాహరణగా చూపిస్తూ, "విరాట్ 19 ఏళ్ల వయసులో ఐపీఎల్ ఆడటం ప్రారంభించాడు. ఇప్పుడు అతను 18 సీజన్లు ఆడాడు. అదే తీరులో సూర్యవంశీ కూడా దృష్టిని నిలుపుకోవాలి. కానీ ఒక అరంగేట్ర ఇన్నింగ్స్‌తోనే సంతృప్తి చెందితే, అతన్ని వచ్చే ఏడాది మళ్లీ చూడకపోవచ్చు," అని సెహ్వాగ్ చక్కగా చెప్పారు. కేవలం ?30 లక్షల బేస్ ప్రైస్‌తో లిస్ట్ అయినప్పటికీ, రాజస్థాన్ రాయల్స్ అతనిని రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసి ఆశలు పెట్టుకుంది. దీంతో అతను ఐపీఎల్ చరిత్రలో కోటీశ్వరుడైన అతి పిన్న వయస్కుడిగా గుర్తింపు పొందాడు. అయితే, ఈ పేరు నిలబడాలంటే స్థిరమైన ప్రదర్శనలు అవసరం. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 12 బంతుల్లో 16 పరుగులు చేసిన వైభవ్, విజయం అందుకోలేకపోయాడు. 11 పరుగుల తేడాతో జట్టు ఓడిపోయినప్పటికీ, అతని ఆటతీరు గురించి చర్చ సాగుతుంది. ఇలాంటి యువ ఆటగాళ్లు భారత క్రికెట్‌కు కొత్త ఆశలు నింపుతున్నప్పటికీ, సెహ్వాగ్ వంటి అనుభవజ్ఞుల సూచనలు వారి దారిలో వెలుగుతీగలాంటివి. అభిమానం, ఫేమ్‌ను తట్టుకోవడమే కాదు, దాన్ని నిలబెట్టుకునే లక్ష్యంతో ఆటగాళ్లు తమ ప్రయాణాన్ని కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు

● సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర

కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు.ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు- నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు-ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు



ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని




# హిట్-3 పెద్దలకు మాత్రమే

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్దంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని. దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కవ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తోలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు- నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టు-కున్నారు. మరి అంచనాలు హిట్ 3 ఏ మాత్రం అందుకుంటదో మరోక వారం రోజుల్లో తెలుస్తుంది.




# మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్

మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు- తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెంట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మో హన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# సారంగపాణి జాతకం బాగుంది !

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్ళుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది




కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి వ్యూహం పన్నుతారు. వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు సినిమా కథలో భాగంగా వచ్చేవి. కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టుగా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించే ప్రయత్నం చేశారు. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహకందినా సినిమాలో హాస్యంపాళ్లు మాత్రం ఎక్కడా తగ్గవు. శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు-, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్. ముఖ్యంగా బామ్మ ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్థంలో హీరోహీరోయిన్ల మధ్య దూరం పెంచి, ఆ నేపథ్యంలో సంఘర్షణని ఆవిష్కరిస్తారేమో అని ఆశించగా, దర్శకుడు మళ్లీ కామెడీ కోణంలోనే కథని మలుపు తిప్పాడు. ప్రియదర్శి, వెన్నెల కిశోర్‌కి వైవా హర్షతోపాటు- మరికొన్ని కొత్త పాత్రలు తోడవడంతో మరిన్ని నవ్వులు పండుతాయి. కథ విశాఖపట్నంలోని హోటల్‌కి చేరాక సన్నివేశాలన్నీ అక్కడక్కడే తిరుగుతుంటాయి. పాత్రలన్నిం టినీ ఒక చోటకి చేర్చి నవ్వులు రాబట్టడం, కథని ముగించిన తీరు బాగుంది. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలుగుదనానికి పెద్దపీట వేస్తారు. ఇందులో అచ్చ తెలుగు సంభాషణలు, ప్రాసలు, పదప్రయోగాలు చాలానే ఉన్నాయి. అదే సమయంలో ఆంగ్ల సంభాషణలు కూడా ఎక్కువగా వినిపిస్తాయి. కొన్నైతే సోషల్ మీడియాని బాగా అనుసరించేవాళ్లకి మాత్రమే అర్థమయ్యేలా ఉంటాయి. ఎక్కడా అసభ్యకరమైన సన్నివేశాలు ఉండవు.

# సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ- నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోందిసార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.



# అల్లు అర్జున్- అట్లీ మూవీలో హీరోయిన్ ఫిక్స్.. భలే ఛాన్స్ కొట్టేసిందిగా..!



అల్లు అర్జున్ సినిమాలంటే జనాలలో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బన్నీ నటించిన పుష్ప2 చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ కొట్టింది. ఈ చిత్రం ఏకంగా రూ.1800కోట్లు వసూలు చేసింది. దాదాపు -బాహుబలి 2- రికార్డులను బ్రేక్ చేసింది. క్రియేటివ్ జీనియస్ సుకుమార్‌తో కలిసి సంచలనాలకి తెర లేపిన బన్నీ ఇప్పుడు మరో భారీ సినిమాతో రాబోతున్నారు. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్‌గా, ఇండియాలో ఇప్పటి వరకు రాని జోనర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. మూవీకి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి.ఇటీవల ముంబై బాంద్రాలోని మోహబూబా స్థుడియోస్ లో అల్లు అర్జున్ లుక్ టెస్ట్, కాన్సెప్ట్ ఫొటో షూట్ జరిగినట్లు సమాచారం. బన్నీ పాత్ర కోసం డైరెక్టర్ అట్లీ డిఫరెంట్ లుక్స్ ట్రై చేస్తున్నట్టు తెలుస్తుంది. రగ్గడ్ నుంచి స్టైలిష్ వరకు ఇలా చాలా ట్రై చేసిన అట్లీ చిత్రంలో అల్లు అర్జున్ ని ఓ భిన్నమైన ఇమేజ్ తో పరిచయం చేయాలని అనుకుంటున్నారట అట్లీ. అంతా అనుకున్నట్లు జరిగితే జూన్ చివరి వరకు చిత్రీకరణ ప్రారంభం కానుందని తెలుస్తుంది. సినిమా తారాగణానికి సంబంధించిన విషయాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇందులో కథానాయికగా మృణాల్ ఠాకూర్‌ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది.